

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787


PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 07-02-2026 సంపుటి : 07 సంచిక 264 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం



కర్నూలు, ఫిబ్రవరి 6 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో హర్షాతిరేకాలను కలిగించింది.గ్రామసభా ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ హక్కులు, భూ రికార్డుల తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సందర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. 'తలసరి ఆదాయం వివరాలన్నీ ముందుగానే నేను చదువుకొని వచ్చాను' అని పేర్కొంటూ, కాకి లెక్కలు కాకుండా కరెక్ట్ డేటా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిరికి సీఎం చంద్రబాబు స్పష్టంగా సూచించారు. అధికారులు సమగ్ర అవగాహనతో, బాధ్యతగా సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన డేటా, స్పష్టమైన విశ్లేషణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.బుడగ జంగాల అంశంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించానని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లు మినహా అందే అన్ని ప్రయోజనాలు బుడగ జంగాలకూ అందేలా నిన్ననే సంతకం చేశానని వెల్లడించారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు. భూ రికార్డులు స్పష్టంగా ఉంటే రైతులకు భద్రత, ఆర్థిక స్థిరత్వం వస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను కాపాడుతున్నారు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ 26 నెలల పాలనలో ఏం చేసిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. నిన్న బహిరంగ సభలో చెప్పినట్టే, కాంగ్రెస్ చేసింది ఒక్కటే ? కొండను తొవ్వి ఎలుకను పట్టిందని అయన అన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్వయంగా ఏమి చెప్తుందో చూడాలి. హైకోర్టు జడ్జీల ఫోన్లు, సినిమా హీరోయిన్ల ఫోన్లు, పత్రిక యజమానులు, పత్రిక రిపోర్టర్లు, రాజకీయ పార్టీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారని అధికారికంగానే చెప్తున్నారు. చివరకు హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బహిరంగంగా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని చెప్తున్నారు. ఇది నేను చెప్పడం కాదు ? కేసీఆర్ కూతురే స్వయంగా చెప్పిన మాట. ఇంటి అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేసేంత దుర్మార్గపు పాలన బిఆర్ఎస్ హయాంలో కొనసాగిందని అయన అన్నారు. ఇంత తీవ్రమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో, ఎవరి ఆదేశాలతో ఈ పని జరిగిందో తెలంగాణ ప్రజలకు, వ్యవస్థకు అందరికీ తెలుసు. అయినా కూడా దీనిని ఒక సాధారణ పోలీస్ ఆఫీసర్ తప్పుగా చూపిస్తూ, నిజమైన నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండేళ్లుగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, చివరకు తీసుకున్న ఏకైక చర్య ఏమిటంటే ఒక అధికారిని డీఎస్పీ స్థాయి నుంచి సీఐగా డిమోట్ చేయడమే. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ 26 నెలల్లో హైకోర్టులో పిటిషన్లు, దర్యాప్తుల పేరుతో సీరియల్స్ కొనసాగించినప్పటికీ, సాధించిన 'గొప్ప విజయం' ఇదొక్కటేనని ఎద్దేవా చేశారు.ఇప్పటికే 26 నెలలు పూర్తయ్యాయి, అయినా ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన అంశంలో నిజమైన బాధ్యులపై ఎలాంటి కఠిన చర్యలు లేవు. దీనికి కారణం కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ మధ్య ఉన్న రాజకీయ అవగాహన ఒప్పందమేనని అన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీఆర్ మధ్య ఢిల్లీ స్థాయిలో ఒప్పందం, అండర్స్టాండింగ్ కుదిరింది కాబట్టే ఈరోజు తెలంగాణలో ఎవరి మీదా చర్యలు ఉండవని, అందుకే ఈ రెండు పార్టీలూ వాస్తవానికి ఒకటే పార్టీలు అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య తేడా లేదని అన్నారు. ఈరోజు మున్సిపల్ కౌన్సిలర్గా, వైస్ చైర్మన్గా, మున్సిపల్ చైర్మన్గా బిఆర్ఎస్ నుంచి గెలిచిన వారు చివరకు కాంగ్రెస్ పార్టీలోకే వెళ్తున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్లోని జిహెచ్ఎంసి లాంటి రాష్ట్ర రాజధానిలో కూడా, బిఆర్ఎస్ తరఫున గెలిచిన మేయరు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉదాహరణ ప్రజల ముందే ఉందని గుర్తు చేశారు. అందువల్ల తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలని, బిఆర్ఎస్కు ఎందుకు ఓటు వేయాలి? కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేయాలి? ఈ రెండు పార్టీలూ ఒకటే అన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్టుగా జగన్ పర్యటనలు: టీడీపీ ఎంపీ ఎద్దేవా



అమరావతి, ఫిబ్రవరి 6: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డినిటీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జోగి రమేష్ ఇంటికి వెళ్తున్నారని అన్నారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన వ్యక్తుల ఇంటికి పరామర్శకు వెళ్తున్నారని మండిపడ్డారు. జగన్ పర్యటనలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని ఎంపీ ధ్వజమెత్తారు.ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయని ఎంపీ అప్పలనాయుడు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతుంటే.. దానికి జగన్ ఆటంకం కలిగిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. జగన్ పర్యటనలపై ప్రజలు విసుక్కుంటున్నారని.. వైసీపీ నేతలు బూతు పురాణాలు తగ్గించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్టు జగన్ తన పర్యటనలు చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు.. మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి.. అసెంబ్లీ స్పీకర్‌కి సుప్రీంకోర్టు ఆదేశం

ఢిల్లీ, ఫిబ్రవరి 6 : తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో ఈరోజు జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్ బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా (సానుకూలంగా) ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## పరీక్షాపే చర్చా.. స్పెషల్ ఎపిసోడ్ తప్పక చూడాలన్న మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: పరీక్షాపే చర్చా కార్యక్రమంలో భాగంగా కొంతమంది విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. శుక్రవారం ప్రధాని అధికారిక నివాసంలో.. దేశంలోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూర్, రాయ్‌పూర్, గువాహటి, ఢిల్లీ నుంచి ఎంపికైన ఎగ్జామ్ వారియర్స్.. మోదీతో ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇచ్చారు. 'ప్రతి ఒక్కరి ఆలోచనా విధానంలో తేడా ఉంటుంది. పరీక్షలను పండుగలా చేసుకోవాలి. మీతో మీరు పోటీపడాలి' అని అన్నారు.సుమారు 4.50 కోట్ల మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ 15 నిమిషాలు ప్రసంగించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. 'పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది. ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను అందరూ తప్పకుండా చూడాలి' అని రాసుకొచ్చారు.

## ఇబ్రహీంపట్నంలో జగన్ అభిమానుల హల్‌చల్

విజయవాడ, ఫిబ్రవరి 06: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన జగన్ ఫ్లెక్సీలకు ఆయన అభిమానులు చేతులు కోసుకుని రక్త తిలకం దిద్దారు. అలాగే బైక్ స్టంట్లతోపాటు 'జై జగన్, సీఎం సీఎం జగన్' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. వారిని నిలువరించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. వారి ప్రయత్నాలను ఆపే క్రమంలో.. జగన్ అభిమానులు గుంపులు గుంపులుగా పోలీసుల మీదకు దూసుకెళ్లారు. దీంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోవైపు జోగి రమేశ్‌తోపాటు పలువురు నేతలు అక్కడే ఉన్న అభిమానులను కట్టడి చేయకపోవడం గమనార్హం.



ఇంకోవైపు ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి వద్ద జగన్ కాన్వాయ్‌లో ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన అంబులెన్సు ఇరుక్కుపోయింది. ఈ విషయాన్ని వైసీపీ శ్రేణులు పట్టించుకోలేదు. దాదాపు అరగంటపాటు కాన్వాయ్‌లోనే అంబులెన్స్ ఇరుక్కుపోవడంతో.. రోగితోపాటు వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాంతో రోగి బంధువులు స్వయంగా రంగంలోకి దిగి.. ట్రాఫిక్‌కు క్లియర్ చేసి అంబులెన్స్ ముందుకు వెళ్లేలా మార్గం సుగమం చేశారు.


ఆళ్ళగడ్డ ప్రజలకు శుభవార్త!
ఆవుల ఫుడ్ కాంప్లెక్స్



రాగి రొట్టె సద్ద రొట్టె జొన్న రొట్టె కారం రొట్టె
మా వద్ద స్వచ్ఛమైన, కల్తీలేని నాణ్యమైన జొన్నరొట్టె
రాగి రొట్టె, సద్ద రొట్టె, కారం రొట్టె లభించును.
ధర కేవలం 10/- మాత్రమే
కారం రొట్టె 15/- మాత్రమే
అన్ని రకముల శుభకార్యములకు ఆర్డర్లపై సప్లయ్ చేయబడును.
తప్పక విచ్చేయండి... ఆవుల ఫుడ్ కాంప్లెక్స్
ఆవుల విజయభాస్కర్‌రెడ్డి కాంప్లెక్స్ పైన,
4 రోడ్స్ సెంటర్, కోవెలకుంట్ల రోడ్డు, ఆళ్ళగడ్డ.
Cell : 8332889900 ప్రో॥ ఆవుల విజయభాస్కర్ రెడ్డి
అడ్వకేట్ ఆళ్ళగడ్డ.
ఉదయం 11-00 నుండి మధ్యాహ్నం 2-00 గం॥ వరకు
సాయంత్రం 6-30 నుండి రాత్రి 8-30 గం॥వరకు
@ Padmasree Printers, Allagadda : 9951261617

# సంపాదకీయం

శనివారం 07-02-2026

## మోడీ మ్యాజిక్...

ఏకకాలంలో పరస్పర శత్రువులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం, వ్యాపార వాణిజ్య బంధాలు కొనసాగించడం, ఇరు దేశాల నుంచి ప్రశంసలు పొందడం ఇటీవలి కాలంలో ఈ ఘనతను మన ప్రధాని నరేంద్రమోదీ సాధించారు. ఇటీవల మోదీ సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ప్రశంసలు పొందారు. తర్వాత ఇరాన్ వెళ్లారు. ఇరాన్ మోదీకి ఏకంగా అత్యున్న పురస్కారం ప్రదానం చేసింది. రెండు దేశాలు నరేంద్రమోదీ, భారత్ గురించి గౌరవంగా మాట్లాడతాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా బద్ధ శత్రువులు, మోదీ ఇజ్రాయెల్ వెళ్లారు. అత్యున్నత పురస్కారం పొందారు. మోదీ మై ఫ్రెండ్ అని నెతన్యాహుతో అనిపించుకున్నారు. తర్వాత పాలస్తీనాకు వెళ్లారు. అక్కడి ప్రభుత్వ ప్రశంసలు పొందారు. అనేక వాణిజ్య ఒప్పందాలు చేసుకుని వచ్చారు. తాజాగా జనవరి 30న భారత్ దేశంలో కీలక సమావేశం జరిగింది. భారత అరబ్ దేశాలకు సంబంధించిన కీలక సమావేశం ఇంది. 22 ముస్లిం దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల మంత్రులు మన దేశంలో సమావేశం అయ్యారు. భారత్, యూఏఈ అధ్యక్షతన హైదరాబాద్ హౌస్‌లో ఈ భేటీ జరిగింది. ఇండో అరబ్ ఫారన్ మినిస్టర్స్ కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల మంత్రులు సెక్రెటరీలు పాల్గొన్నారు.సౌదీ? యూఏఈ మధ్య యెమెన్‌లో టెన్షన్స్ (హూతీ దాడులు), ఇరాన్‌పై చాలా అరబ్ దేశాల వ్యతిరేకత. తుర్కీ, పాకిస్తాన్, సౌదీ ఇస్లామిక్ నాటో ఏర్పాటు చేస్తుంటే, గాజాలో ట్రంప్ చేతిలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ దింపే ప్రయత్నాలు. ఇటువంటి సమయంలో 22 దేశాల మంత్రులు, సెక్రెటరీలు భారత్‌లో సమావేశం కీలకంగా మారింది.సదస్సు తర్వాత ఇజ్రాయెల్ మోదీకి ఆహ్వానం పంపింది. రక్షణ, ఆయుధ సహకారం భారత్‌తోనే పరిమితమని ప్రకటన చేసింది. ఇక పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ ఆగా బెకియాన్ షాహీన్ సదస్సుకు హాజరై గాజా పునర్నిర్మాణంలో భారత్ పాత్ర కోరారు. 'భారత్ మాత్రమే ఇది చేయగలదు' అని ఆశాభావం. పాకిస్తాన్‌ను పక్కనపెట్టి భారత్‌పై విశ్వాసం ప్రకటించడం మోదీ విజయంఈ సదస్సును చూసి మన పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కడుపు మండుతోంది. పాక్ గాజా ఫోర్స్‌లో చేరాలా లేదా అని సంకీర్ణంలో ఉంది. భారత్ 22 ముస్లిం దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడం, కీలకంగా మారింది. ఇది మోదీ డిప్లొమసీ శైలి. శత్రువుల మధ్య స్నేహం చిగురింపజేయడం పొరుగుదేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి.ఈ సదస్సు వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యప్రాచ్యంలో భారత్ ప్రభావం పెరుగుతుంది. భారత్ రాజకీయ బలాన్ని తెలియజేస్తోంది. మోదీ ఈ డైనమిక్ బ్యాలెన్స్‌తో భారత్‌ను గ్లోబల్ ఫోరంలో ముందుంచారు. ప్రపంచంలో 57 ముస్లిం దేశాలు ఉన్నాయి. ఇవి నాటో తరహా కూటమిగా ఏర్పడేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌కు ఇస్లామిక్ నాటో అవసరమైంది. ఈమేరకు చాలా దేశాలతో పాకిస్తాన్ సంప్రదింపులు జరిపింది. కానీ ఇస్లామిక్ నాటో కొలిక్కి రావడంలేదు. ఈ క్రమంలో సౌదీ అరేబియా, టర్కీతో పాకిస్తాన్ డిఫెన్స్ డీల్ చేసుకుంది. మూడు కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. దీంతో ఇస్లామిక్ నాటోకు అడుగు పడినట్లు పాకిస్తాన్ ప్రచారం చేస్తోంది. ఈ తరుణంలో టర్కీ షాక్ ఇచ్చింది.పాకిస్తాన్, సౌదీ అరేబియా, టర్కీ మధ్య ఒప్పందం మొదట బంగ్లాదేశ్‌తో కలిపి ఊహించబడింది. తర్వాత ఈ మూడు దేశాలకు మారింది. ఆయుధాల సరఫరా ఆధారంగా ఏర్పడింది. సౌదీ అరేబియా పాకిస్తాన్‌పై ఆధారపడి, అవసర సైనిక సహాయం కోరుతోంది.యూఏఈ, హూతీల మధ్య ఘర్షణల నేపథ్యంలో సౌదీ అరేబియాకు అదనపు సైన్యం అవసరం. పాకిస్తాన్ నుంచి అద్దె స్థాయిలో సైనికులను తీసుకురావాలని భావిస్తోంది. ఈ సందర్భంలో టర్కీతో ఆయుధాల ఒప్పందం ఏర్పడింది.టర్కీ తాజా ప్రకటనలో ఈ ఒప్పందం ఆయుధాల అమ్మకానికి మాత్రమేనని స్పష్టం చేసింది. పాక్, సౌదీకి సామర్థ్యం ఆధారంగా ఆయుధాలు సరఫరా చేస్తామని తెలిపింది. నాటో లేదా సైనిక అలయన్స్ రకం కాదని స్పష్టం చేసింది. తాము యూరోపియన్ యూనియన్‌లో ఉన్నామని వెల్లడించింది.సౌదీ అవసరాలకు పాక్ సైనిక మద్దతు, టర్కీ ఆయుధాలు అందించడం వ్యాపార లాభాలకు మార్గం. ఇది సైనిక కూటమి కాకుండా ఆర్థిక?సాంకేతిక సహకారంగా మారింది.మరో వైపు ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనలో సైన్యం, వైమానిక దళం, కమాండో యూనిట్ల మధ్య మెరుగైన సమన్వయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సమగ్ర ట్రైనింగ్, లాజిస్టిక్స్, సైనిక వ్యవస్థలను ఏర్పాటుచేయడం కూడా ఉన్నాయి.అలాగే, సభ్య దేశాలు, సైనిక నాయకత్వంతో సంప్రదింపుల ఆధారంగా సైనిక బలగాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వనున్నారు.లెబనీస్ మీడియా సంస్థ అల్ అఖ్బర్ కథనం ప్రకారం, ఈజిప్ట్ ఈ రకమైన సైనిక సంకీర్ణానికి 20,000 మంది సైనికులను అందజేస్తామని ప్రతిపాదనలో పేర్కొంది. అయితే సౌదీ అరేబియా సహకారంపరంగా రెండో అతిపెద్ద దేశం అవుతుంది.ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్–సిసి దీని గురించి అనేక దేశాలతో మాట్లాడారు.ఈ రకమైన సైనిక సమన్వయాన్ని ఈ ప్రాంతంలోని దేశాలు ఇంతకుముందూ చూశాయి– మొదటి గల్ఫ్ యుద్ధం లేదా ఇజ్రాయెల్‌పై జరిగిన అనేక యుద్ధాలలో.అరబ్, ఇస్లామిక్ దేశాల మధ్య ఇటువంటి సైనిక కూటమిని – సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ – బాగ్దాద్ ఒప్పందం అని పిలిచేవారు.

## దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



చర్లపల్లి, ఫిబ్రవరి 6 : చరపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఈసీనగర్, డీసీ కాలనీ, శ్రీసాయి గణేశ్ నగర్ కాలనీవాసులకు సీసీ రోడ్డు మంజూరు చేయడంతో కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చర్లపల్లి డివిజన్‌లో ఈసీనగర్ కాలనీకి 58లక్షలు, డీసీ కాలనీకి 44లక్షలు, శ్రీసాయిగణేశ్ కాలనీకి 24లక్షలు సీసీ రోడ్లు నిర్మాణానికి మంజూరు చేశామని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా కాలనీలలో పూర్తి స్థాయిలో డ్రైయినేజీ పనులు చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేశ్‌గౌడ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, ఒడయ్య, రవి, దప్పు గిరిబాబు, అనంత్‌రాజ్, సత్తిరెడ్డి,కడియాల బాబు, కొల నరేశ్, వేణుగోపాల్‌రెడ్డి, ప్రసాద్, బిక్షపతి, పద్మిని, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, మోహన్, మూర్తి, రమణ్‌కుమార్, బాల్‌రాజ్, మల్లేశ్, శేఖర్ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, నరేశ్, విషయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి.. 24 మంది మృతి.. 100 మందికి గాయాలు

పాకిస్తాన్ రాజధాని, ఇస్లామాబాద్‌లో శుక్రవారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో దాదాపు 24 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లోని, షెహజాద్ పట్టణం, తర్లాయ్ ఇమాంబర్గా వద్దగల మసీదులో మధ్యాహ్నం ప్రార్థనల అనంతరం, మెయిన్ గేట్ వద్ద ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో 24 మంది మరణించగా, 100 మంది గాయపడ్డారు.బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.



ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా దళాలు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని స్థానిక ఆస్పత్రికి తరలిస్తున్నారు. పాకిస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిమ్స్), పాలీ క్లినిక్‌లకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఆత్మాహుతి దాడి నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ విధించారు. ఈ దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆత్మాహుతికి ఎవరు పాల్పడ్డారు.. ఏ పేలుడు పదార్థం వాడారు వంటి అంశాలపై ఇంకా విచారణ కొనసాగుతోంది. ఈ దాడిలో పేలుడు తీవ్రత ఎక్కువగా ఉంది.మసీదు గేటుతోపాటు, చుట్టుపక్కల బిల్డింగులు కూడా ధ్వంసమయ్యాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. శరీర భాగాలు చాలా దూరం ఎగిరిపడ్డాయి. ప్రస్తుతం అక్కడి దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. గత నవంబర్‌లో కూడా ఇస్లామాబాద్‌లో ఇలాంటి దాడే జరిగింది. అప్పటి ఘటనలో 12 మంది మరణించగా, 30 మందికిపైగా గాయపడ్డారు. ఇక.. తాజా ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

## 'పొద్దుగాల తిట్టుడు.. రాత్రిపోయి కాళ్లు మొక్కుడు'

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీరిది
### మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరు, ఫిబ్రవరి 06 : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పొద్దుగాల ముఖ్యమంత్రిని తిట్టడం రాత్రి పోయి కాళ్లు మొక్కడం అలవాటైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చండూరు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కూసుకుంట్ల ప్రచారం నిర్వహించారు. 4వ వార్డు ఇరిగి వెంకటమ్మ రామన్న, 5వ వార్డు గుండ్రెడ్డి మధుతో కలిసి మల్లన్న గుడి దగ్గర నుండి లేపాక్షి కాలనీ, రాజీవ్ కాలనీ, అంగడిపేట ఎల్లమ్మ గుడి దగ్గర వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం 3వ వార్డు సామ సుజాత యాదవ రెడ్డి, 9వ వార్డు గుంటి పద్మ వెంకటేశంతో కలిసి ఎన్టీఆర్ కాలనీ మీదుగా వినాయక మండపం, తాసీల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. 10వ వార్డు అభ్యర్థి సతీష్ తో కలిసి కోట మైసమ్మ దేవాలయం నుండి గల్లీలో గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి నియోజకవర్గ సాగునీరు, త్రాగునీరు మీద కనీసం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి గల్లీలో గత ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి పైప్ లైన్లు తప్ప ఏ ఒక్క పని చేసిండో మల్లన్న దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి చెప్పాలని సవాల్ విసిరారు. ఓటర్లకు ఎవరు ఎక్కువ డబ్బులు పంచుతారో వారిని వెతికి కౌన్సిలర్‌గా పోటీకి నిలబెట్టాడన్నారు. మన మధ్యనే ఉండి ప్రతి సమస్యకు స్పందించి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని గెలిపించుకోవాలని ఆయన మనవి చేశారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులు బంధు చేపిస్తామని చెప్పి మాట తప్పడాన్నారు. ఆయన అనుచరులకు మందు ఉద్దర ఇవ్వలేదని మద్యం షాపులపై దాడులు, చండూరులో అరాచకాలు, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయన్నారు.తాను గత ప్రభుత్వంలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేస్తే, ఇప్పుడు వచ్చి నేనే లైట్లు వేశా, నేనే రోడ్లు వేశా అని గొప్పలు చెప్పుకుంటూ కొబ్బరికాయ కొట్టుకుంటూ శిలాఫలకాలు వేస్తున్నాడే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయని విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అమృత్ పథకం కింద తాను మంజూరు చేయించిన రూ.12 కోట్లల్లో ఇంకా రూ.6 కోట్ల నిధులు మున్సిపాలిటీలో మరుగుతున్నట్లు తెలిపారు. ఆ నిధులు విడుదల చేయించి మున్సిపాలిటీ అభివృద్ధి చేసే దమ్ము ధైర్యం లేదన్నారు. మున్సిపాలిటీలో మిగిలిపోయిన అన్ని పనులను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కోడి బ్రదర్స్ కు మున్సిపాలిటీ అప్పజెప్పడం కోసం ఆరాట పడుతున్నారని, కోడి బ్రదర్స్ కు పాఠశాలల మీద ఉన్న ప్రేమ మున్సిపల్ అభివృద్ధిపై ఉండదన్నారు. వాళ్ల పాఠశాలల వల్ల ఇక్కడికి మోడల్ స్కూల్ గాని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల తేవడం లేదన్నారు. కావున బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, ఇరిగి రామకృష్ణ, నకిరికంటి రామలింగం, చొప్పరి దశరథ, బూతురాజు వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, మాజీ అధ్యక్షుడు పెదగొని వెంకన్న గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సంగేపు సువర్ణ, మండల మహిళా అధ్యక్షురాలు పెండ్యాల గీత, గోపిడి వెంకట్ రెడ్డి, నందికొండ నరసింహారెడ్డి, నరపాక శంకర్, చిలువేరు నరేష్, పనస లింగస్వామి, కళ్లెం సైదులు రెడ్డి, ప్రసాదు, దాసరి స్వామి, కళ్లెం మహేందర్ రెడ్డి, చొప్పరి కళ్యాణ్, పాశం శేఖర్ రెడ్డి, కాసాని శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, కారింగు సాయి పాల్గొన్నారు.



## వరి వెదజల్లే పద్ధతులపై రైతులకు శిక్షణ



రుద్రంపూర్, ఫిబ్రవరి 06 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నేరుగా వరి విత్తనాలు వెదజల్లే పద్ధతి, యజమాన్య పద్ధతులపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ వరి పరిశోధన కేంద్రం, హైదరాబాద్‌కు చెందిన డా.మహేంద్ర కుమార్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. పద్మావతి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.టి.భరత్ అధ్యక్షత వహించారు. రైతులను ఉద్దేశించి డా.పద్మావతి మాట్లాడుతూ.. వరి పంటలో చీడపీడల నివారణకు వారు అభివృద్ధి చేసిన లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టల వినియోగంపై రైతులకు ప్రాక్టికల్‌గా వివరించారు. అనంతరం డా.మహేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నేరుగా వరి విత్తనాలు వెదజల్లే పద్ధతి గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ సాగు విధానంలో కలిగే లాభాలు, ఖర్చు తగ్గింపు, పంట దిగుబడి పెరుగుదలతో పాటు ఈ పద్ధతిలో గడ్డిని ఎలా నియంత్రించాలో కూలంకషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతుల అనుభవాలు, అభిప్రాయాలను తెలుసుకుని ఇతర రైతులకు తెలియజేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ఫామ్‌లో డ్రోన్ పద్ధతిలో వరి సాగు విధానాలను రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. అలాగే గిరిజన రైతులకు డ్రమ్ సీడర్ పరికరాన్ని అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాయపాడు గ్రామం (అల్లపల్లి మండలం), పెనగడప గ్రామం (చండుగొండ మండలం), నిమ్మలగూడెం గ్రామం, సుజాతనగర్ మండలం నుండి సుమారు 80 మంది రైతులు పాల్గొన్నారు.

## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు : మల్లికార్జున్ ఖర్గే



న్యూ ఢిల్లీ, పధాని నరేంద్రమోదీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. గురువారం రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదని విమర్శించారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఖర్గే.. నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారని ఖర్గే ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల సమాధానంలో ఒక్కటైన్నా ముఖ్యమైన విషయంగానీ, తప్పనిసరి విషయంగానీ లేదని అన్నారు.రాష్ట్రపతి ప్రసంగంపై తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానికి కూడా ప్రధాని స్పందించలేదని ఖర్గే చెప్పారు. ఆయన కేవలం 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్లు అని ఏదేదో మాట్లాడారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకం విషయాన్ని ప్రస్తావించంగానే అధికార పక్షం మొత్తానికి నొప్పి కలిగిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

## స్వాతి నక్షత్రం స్వామి కి ప్రత్యేక అభిషేకం---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06–:నంద్యాల పట్టణం తెలుగు పేటలోని శ్రీ ఘణ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఫిబ్రవరి నెల 8వ తేదీ ఆదివారం రోజున శ్రీ నృసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం ఆలయంలో అర్చకులు మూలమూర్తి శ్రీ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి వారికి పంచామృత అభిషేకం, స్నపన తిరుమంజనం నిర్వహిస్తారని తెలిపారు.తదుపరి స్వాతి నక్షత్రం పూజా దాతల ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తి శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు నైవేద్య ప్రసాదం వితరణ చేస్తారని తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని అభిషేకం తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.



# వైసిపి పై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం

విజయవాడ, ఫిబ్రవరి 6, ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. మున్ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.

# బెంగళూరు టూ చెన్నై ....

తిరుపతి, ఫిబ్రవరి 6,ఏపీలో మరో కొత్త రైల్వే లైన్ పనులు చాలాకాలంగా నిలిచిపోయాయి. భూసేకరణ పూర్తి చేసినా సరే.. రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో పనులు ఆగాయి. 15 ఏళ్ల క్రితం చిత్తూరు జిల్లా కుప్పం నుంచి కర్ణాటకలోని మారికుప్పం వరకు కొత్త రైల్వే ట్రాక్ ప్లాన్ చేశారు. కర్ణాటకలో పనులు వేగంగా జరుగుతుంటే.. ఏపీలో మాత్రం ఆగాయి. ఈ రైల్వే లైన్ పూర్తి చేస్తే మరిన్ని రైళ్లు నడిపే అవకాశం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో నిధులు తీసుకొచ్చి పనులు పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆలస్యం అవుతున్న మరో కీలకమైన రైల్వే లైన్ పనులలో కీలక ముందడుగు పడింది. చిత్తూరు జిల్లాకు సంబంధించిన కుప్పం-మారికుప్పం (కర్ణాటక) కొత్త రైల్వే ట్రాక్ పనులు మరింత వేగవంతం చేశారు. ఈ రైల్వే లైన్ సమీపంలో 30 కిలో మీటర్లు వెళితే కర్ణాటక వస్తుంది.. ఇటు తమిళనాడు కూడా ఉంటుంది. కుప్పం రైల్వే స్టేషన్ కూడా చెన్నై-బెంగళూరు రైలు మార్గంలోనే ఉంది. ఈ స్టేషన్ మీదుగా రోజూ రైళ్లు పరుగులు తీస్తూనే ఉంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే కుప్పం రైల్వే స్టేషన్ మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉంది. ఇప్పుడు కుప్పం మారికుప్పం (కర్ణాటక) మధ్య కొత్త రైల్వేట్రాక్ పనులు పూర్తి చేసి.. త్వరగా అందుబాటులోకి తీసుకొస్తే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెరుగుతుంది అంటున్నారు.2011లో 23.7 కి.మీ పొడవున కుప్పం-మారికుప్పం మధ్య కొత్తగా రైల్వే ట్రాక్ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈ మేరకు అధికారులు భూసేకరణ కోసం ప్రతిపాదనల్లో భాగంగా.. గుడుపల్లె మండలం పరిధిలోన గ్రామాల్లో 238.50, కుప్పం మండలంలోని గ్రామాల్లో 9.15 ఎకరాలు భూసేకరణ చేయాలని నిర్ణయించారు. నాలుగేళ్ల క్రితం భూ సేకరణ కోసం ఆదేశాలు ఇచ్చారు. అయితే కర్ణాటక ప్రాంతంలో భూసేకరణ పనులు పూర్తి చేసుకుని మారికుప్పం నుంచి చిత్తూరు సరిహద్దు వరకు పనులు వేగవంతం చేశారు. ఏపీ పరిధిలో మాత్రం ఈ రైల్వే ట్రాక్‌కు సంబంధించి పనులు చేయలేదు. గత ప్రభుత్వ హయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం జరిగింది. కూటమి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించింది.. ఇంకా కొందరికి చెల్లించాల్సి ఉంది.ఈ కొత్త రైల్వే ట్రాక్‌కు సంబంధించి ఏపీ పరిధిలోని గుడుపల్లె, కుప్పం మండలాల్లో భూసేకరణ పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. రైతులకు రూ.1.68 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉందని.. వారికి డబ్బులు చెల్లించిన తర్వాత పనులు ప్రారంభిస్తామన్నారు. కర్ణాటకలోని మారికుప్పం రైల్వే స్టేషన్ నుంచి కొత్త ట్రాక్ ప్రారంభమవుతుంది (అత్తినత్తం, బిసానత్తం, పొగురుపల్లె, కోటచెంబగిరి, కుప్పిగానిపల్లె, అగరం, కనమనపల్లె, గుండ్లసాగరం, నక్కనపల్లె, మల్దేపల్లె) ఏపీలోని కుప్పం రైల్వే స్టేషన్ వరకు ఉంటుంది.

# జగన్ మారినట్టేనా

## సామాన్యులకు దొరకని అపాయింట్ మెంట్



గుంటూరు, ఫిబ్రవరి 6,వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వచ్చి కలసి ఫొటోలు దిగి స్టేటస్ గా పెట్టుకున్న వారికే పదవులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎవరు నిజంగా కష్టపడుతున్నారు? ఎవరికి జనంలో బలం ఉందన్నది చూడాలి. అది తెలుసుకోవాలంటే కేవలం కోటరీమీదనో.. స్థానిక నాయకుల మీదనో ఆధారపడితే మళ్లీ చరిత్ర పునరావృతమవుతుంది. ఎందుకంటే నాడు జరిగిన తప్పులే మళ్లీ జరగకుండా ఉండాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పెరగాలని కోరుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి జగన్ ను తాడేపల్లి కార్యాలయానికి కలవడానికి వచ్చిన వాళ్లకు ఇప్పటికీ జగన్ అపాయింట్ మెంట్ దొరకడం లేదు.జగన్ బయటకు వెళితే కార్యకర్తలు బాగానే వస్తున్నారు. వారు వస్తున్నది కూడా యాభై శాతం జగన్ మీద అభిమానం అయితే..మిగిలిన యాభై శాతం స్థానిక నాయకుల మీదన్న విషయం గుర్తుంచుకోవాలంటున్నారు. వైసీపీలో లో ఎప్పుడు నిజంగా కష్టపడే వాడికి ఫలితం దక్కేది ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గంలోనూ రెండు మూడు వర్గాలున్నాయి. మాజీ ఎంపీ వర్గం, మాజీ ఎమ్మెల్యే వర్గం, జగన్ కి వ్యక్తిగత పరిచయం అని చెప్పుకునే మరొక వర్గం ఇలా మూడు గ్రూపులుగా అన్ని గ్రామాల్లో విడిపోయి తమ వర్గాల వారికి పదవులు ఇప్పించుకోవడానికి తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారుపార్టీ పదవుల నుంచి అన్నీ వారు చెప్పిన వారికే నాయకత్వం కూడా ఇస్తుండటంతో అసలైన, సిసలైన కార్యకర్త మాత్రం డీలా పడిపోయాడు. నియోజకవర్గ పదవులు వేసే క్రమంలో మూడు వర్గాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మూడు గ్రూపులుగా విడిపోయి నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తలు క్రాస్ రోడ్స్ లో ఉన్నారు. జగన్ వచ్చినప్పుడు అందరూ కలసి కట్టుగా కనిపిస్తున్నా ఆ తర్వాత మాత్రం ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలని అనుకున్న దానికి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. కార్యకర్తల అభీష్టాన్ని తెలుసుకొని ఇస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక చేస్తే ఫలితం ఉంటుంది. అంతే తప్ప ఎవరో సిఫార్సుతో పదవులు ఇస్తే పార్టీ అధికారంలోకి రావడం కష్టమే. ఇప్పటికైనా జగన్ తెలుసుకోవాలి.

# బీజేపీ వ్యూహాత్మక మౌనమా...

విజయవాడ, ఫిబ్రవరి 6,ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి ఒక భాగస్వామి. కానీ తమ ప్రభుత్వంతో వైసీపీ చెడుగుడు ఆడుకుంటే ఎదుర్కోవడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఇంత పెద్ద గొడవ జరిగి కూటమి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేసుకుంటే బిజెపి మొక్కుబడిగా స్పందిస్తోంది. అయితే అది తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత గురించి అన్న విషయాన్ని గుర్తించుకోవాలి బిజెపి. హిందూ ధర్మ పరిరక్షణ విషయంలో బిజెపి కఠినంగా ఉంది. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్యూలో వైసిపి ఇంతలా గలాటా చేస్తుంటే బిజెపి ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది? అనేది అందరి సందేహం. కోట్లాదిమంది హిందువులు ఆరాధించే తిరుమల స్వామి వారి పట్ల.. వైసీపీ ఎన్నో అపచారాలు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో తప్పిదాలు జరిగాయి. అదే సమయంలో కేంద్రంలో బిజెపి ఉంది. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో కొనసాగడంతో పాటు ఏపీలో కూటమి భాగస్వామిగా ఉంది. అయినా సరే పట్టకుండా వ్యవహరిస్తుండడం చూస్తుంటే ఏదో ఒక అనుమానం కలుగుతోంది.వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయింది. కూటమి ఆరోపిస్తున్నట్లు జంతు కొవ్వు కలిసిందని తేలకపోయినా.. కల్తీ జరిగిందన్న విషయం ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. ఇటువంటి సమయంలో వైసీపీ ప్రజల ముందు తలదించుకొని దోషిగా నిలబడాలి. ఆ పని చేయకపోగా తిరిగి ఎదురు దాడి చేస్తోంది. తమకూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురు దాడి చేస్తున్నా.. ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం అనేది నిజంగా లోటు.

# ఎన్నికల బరిలో అంబటి కూతురు

గుంటూరు, ఫిబ్రవరి 6, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహాగానాలకు ఎప్పుడూ కొదవ ఉండదు. వాస్తవంగా ఏమి జరుగుతున్నవి కాకుండా, జరగవచ్చున్న అంచనాలే చాలాసార్లు పెద్ద చర్చకు దారి తీస్తుంటాయి. తాజాగా అలాంటి ప్రచారమే ఒకటి రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు కు సంబంధించిన ఘటనల తరువాత మొదలైన చర్చలు ఇప్పుడు ఆయన కుటుంబం వరకూ వెళ్లాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంబటి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం, ముఖ్యంగా ఆయన కుమార్తెలతో మాట్లాడిన తీరు ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చింది.గుంటూరు జిల్లా (లోని అంబటి ఇంటికి జగన్ వెళ్లిన సమయంలో ఆయన కుమార్తె మౌనిక మీడియా ముందు కనిపించడం, ఇంటిపై జరిగిన దాడులకు సంబంధించిన పత్రాలు, ఫోటోలను అందించడం రాజకీయంగా కొత్త చర్చకు తెరలేపింది. ప్రెస్‌మీట్‌లో కూడా ఆమె జగన్ పక్కనే నిలబడి సహకరించడం గమనార్హంగా మారింది. దీనితో వైసీపీ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా ఆమె పాత్రపై ఆసక్తికరమైన విశ్లేషణలు మొదలయ్యాయి.ఇదిలా ఉండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ భవిష్యత్ ప్రణాళికలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ నియోజకవర్గం పార్టీకి అనుకూలంగా రాలేదు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి ఎదురవడంతో 2029 ఎన్నికలపై పార్టీ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. అంబటి రాంబాబును అక్కడ ఇంచార్జిగా నియమించడం, ఆయన రాజకీయ కార్యకలాపాలను ఆ ప్రాంతంలో పెంచడం ఈ ఆలోచనలకు బలం చేకూర్చింది.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో మరో కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కి ధీటుగా ఈసారి మహిళా అభ్యర్థినే నిలబెట్టాలన్న ఆలోచన వైసీపీలో చర్చకు వస్తోందని అంటున్నారు. అంబటి ఇంటిపై దాడి ఘటన తరువాత, మౌనిక మీడియాతో మాట్లాడిన తీరు, జగన్ పరామర్శ సమయంలో ఆమె చూపిన ఆత్మవిశ్వాసం చూసిన తర్వాత ఆమెను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న అభిప్రాయం కొంతమంది నేతల్లో వ్యక్తమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.మహిళా అభ్యర్థి, పైగా బాధిత కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అయితే ప్రజల్లో సానుభూతి లభించే అవకాశముందని కొందరు భావిస్తున్నారు. దీనితో పాటు మహిళా కార్డు, విక్టిమ్ కార్డు రెండూ కలిసి పనిచేస్తాయన్న లెక్కలూ వినిపిస్తున్నాయి. అంబటి రాంబాబు కూడా తన కుమార్తె రాజకీయ ప్రవేశానికి సహకరిస్తారన్న మాటలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ ఇప్పటికి కేవలం ప్రచారాలే. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. రాజకీయాల్లో ఊహాగానాలు నిజమవుతాయా లేక కాలంతో కలిసి మాయమవుతాయా అన్నది వేచి చూడాల్సిందే.

# విశాఖపట్నం టు రాయ్‌పూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

విశాఖపట్టణం, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)ఏపీ మీదుగా విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పులు వేగవంతం చేశారు. చిన్నయ్యపాలెం దగ్గర ఇంటర్ ఛేంజ్, సూరెడ్డి పాలెం దగ్గర డబుల్ ట్రంపెంట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. ఈ పనుల్ని వేగవంతం చేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.ఆంధ్రప్రదేశ్ మీదుగా నిర్మిస్తున్న మరో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కీలక అప్డేట్ వచ్చింది. విశాఖపట్నాన్ని రాయపూర్‌తో కనెక్ట్ చేసే ఈ ఆరు లైన్ల ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు సబ్బవరం- షీలానగర్ మధ్య వేగవంతం అయ్యాయి. ఈ హైవే పనుల్లో భాగంగా చిన్నయ్యపాలెం దగ్గర ఇంటరఛేంజ్ నిర్మాణం జరుగుతోంది. అలాగే సూరెడ్డిపాలెం సమీపంలో డబుల్ ట్రంపెట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. అక్కడ భూమిని చదును చేసి ల్యాండ్ ఫిల్లింగ్, డ్రైనేజీల నిర్మాణానికి కాలువల్ని తవ్వుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద, పెద్ద మెషిన్ల సాయంతో కార్మికులు పనుల్ని చేపట్టారు.సబ్బవరం-షీలానగర్ మధ్య చేపట్టిన హైవే పనుల్లో భాగంగా.. అమృతపురం శివారు సూరెడ్డిపాలెం నుంచి షీలానగర్ మొత్తం 12.66 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోంది. అయితే 8 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో షీలానగర్ దగ్గర ఎన్‌హెచ్-16, విశాఖపట్నం పోర్టు రోడ్డుకు కనెక్ట్ చేస్తారు. గతంలోనే ఈ రోడ్డుకు నిధులు మంజూరైనా భూసేకరణ ఆలస్యం కావడంతో పనుల్లో కూడా జాప్యం జరిగింది. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం కావడంతో పనులు మరింత ఊపందుకున్నాయి. విశాఖపట్నం-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవేను నాలుగు ప్యాకేజీలుగా పనులు చేపట్టారు. విజయనగరం జిల్లా కంటకాపల్లి నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకు నాలుగో ప్యాకేజీ కింద పనులు పూర్తి చేశారు. ఈ హైవే చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం హైవేలో కలిసేలా ప్లాన్ చేశారు.రాయ్‌పూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు కిలోమీటరు దూరంలో ఉండే సూరెడ్డిపాలెం వరకు అనకాపల్లి-ఆనందపురం హైవేలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడ డబుల్ ట్రంపెట్ నిర్మాణం జరుగుతోంది.. షీలానగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు అనకాపల్లి, ఆనందపురం, రాయపూర్ వైపు వెళ్లేలా ఈ డబుల్ ట్రంపెట్ నిర్మాణం చేపట్టారు. 2027 చివరికి సబ్బవరం-షీలానగర్ మధ్య ఈ హైవే అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే విశాఖలోని నేషనల్ హైవేపై భారీ వాహనాల రద్దీ తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అంతేకాదు ఈ హైవే మొత్తం అందుబాటులోకి వస్తే విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు. విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే దిశగా మరో ముందడుగు పడింది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలి దగ్గర కాకానినగర్ దగ్గర ఆర్వోబీ ప్రారంభానికి సిద్ధమైంది. ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ పనునలు ముగింపు దశలో ఉండగా.. ఈ ఆర్వోబీని ఈ నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకానినగర్ కూడలికి సమీపంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో హైవేలు, రైల్వే ప్రాజెక్టుల్ని వేగవంతం చేసింది. విశాఖపట్నంలో కీలకమైన ఆర్వోబీ (రైల్ ఓవర్ బ్రిడ్జి) అందుబాటులోకి రాబోతోంది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలికి వెళ్లేందుకు.. అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు ఈజీగా ఉంటుంది. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నుంచి కాకానినగర్ కూడలికి వెళ్లేందుకు ఈ ఆర్వోబీ పనులు ముగింపు దశకు వచ్చాయి.. త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయంటున్నారు.వాస్తవానికి ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టిన సమయంలోనే ఆ ఆర్వోబీ కూడా రెండేళ్ల క్రితమే పూర్తి చేయాల్సింది. అయితే కోల్‌కతా-చెన్నై మెయిన్ లైన్‌లో నిర్మాణం చేయాల్సి ఉండటంతో అనుమతుల రాకపోవడంతో ఆలస్యం అయ్యింది. ఈ ఆర్వోబీని 18 మీటర్ల ఎత్తులో 210 మీటర్ల పొడవుతో రైలు పట్టాలపై నిర్మాణం చేశారు. ఆ ఆర్వోబీకి రెండు పక్కల అప్రోచ్ రోడ్లు కూడా ఉన్నాయి. ఎన్ఏడీ కూడలి నుంచి 200 మీటర్లు.. అటు ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డులో 300 మీటర్ల పొడవుతో లింక్ చేస్తున్నారు.

# శ్రీనివాసుడితో గేమ్స్..



తిరుమల, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా? అన్నది పక్కన పెడితే భక్తుల మనోభావాలతో మాత్రం రాజకీయ నేతలు ఆటాడుకుంటున్నాయి. ఏడు కొండల వాడితో గేమ్స్ ఇప్పటి నుంచి కాదు దాదాపు ఏడాదిన్నర క్రితమే ప్రారంభమయింది. పాలకులయినా.. ప్రతిపక్షమయినా భక్తుల మనోభావాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. రాజకీయ ప్రయోజనాలు నేడు వస్తాయి. లేకుంటే రావు. అంతే తప్ప కొన్ని వందల దశాబ్దాల నాటి చరిత్ర ఉన్న తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాత్రం పాలక, ప్రతిపక్షాలు భక్తులను పట్టించుకోకుండా రాజకీయ పరమావధిగానే ప్రయాణం చేస్తున్నాయి. ఒక రకంగా ఏడుకొండల వాడిని ఓట్లు తెచ్చి పెట్టే ఒక సాధనంగా భావిస్తున్నాయనుకోవచ్చు.నిజానికి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎలాంటి వివాదాలు చేయవద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ఒకిరిని మించి మరొకరు ఈ లడ్డూ ప్రసాదం విషయంలో తప్పటడుగులు వేస్తున్నారు. ఈ వివాదాన్ని సిట్ ఛార్జిషీట్ తర్వాత వదిలేస్తే సరిపోయేది. కానీ దానిని పట్టుకుని లాగినంత మాత్రాన దక్కే ప్రయోజనం మాత్రం ఎవరికీ ఉండకపోవచ్చు. తిరుమల లడ్డూ తయారీ 350 ఏళ్లకు పైగానే సాగుతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ లడ్డూ తయారీలో మాత్రం కల్తీ చేయడానికి సాహసించవు. కావాలంటే వేరే మార్గంలో డబ్బులు దండుకునే మార్గం చూసి ఉండవచ్చు కానీ, భక్తులకు అందించే ప్రసాదంలో మాత్రం అటువంటి నీచ చర్యలకు ఎవరూ పాల్పడరు. చివరకు సరఫరా చేసే కంపెనీలు సయితం లాభాపేక్షతో పాటు ఆధ్యాత్మికతతో ఉంటాయన్నది వాస్తవం.?సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని, సీబీఐ పర్యవేక్షణలో సిట్ విచారణ జరుపుతుంటే, దానికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం మరో విచారణ కమిటీని వేయడం అంటే దీనిని లాగేందుకే పాలక పక్షం సిద్ధమయింది. ?కల్తీ జరిగింది అనేది వాస్తవమే అని సిట్ చార్జిషీట్ లో పేర్కొంది. అది సింథటిక్ నెయ్యి అని, అందులో చుక్క పాలు గానీ మీగడ గానీ లేవని తేలింది. అదొక ఘోరమైన నేరం అనడంలో సందేహం లేదు. అయితే ఆ నేరస్తులను శిక్షించడానికి సిట్ నివేదిక సరిపోతుంది. మళ్లీ కమిటీ వేసి సుదీర్ఘంగా సాగదీయడమే పనిగా పాలకపక్షం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. తిరుమలలో భక్తుల రద్దీ తగ్గలేదు. అంటే ప్రజలు నమ్మడం లేదనే అనుకోవాల్సిందని గుర్తుంచుకోవాలి. సిట్ నివేదిక ప్రకారం బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే తప్ప ఇక సాగదీయడం శ్రేయస్కరం కాదన్నది గుర్తుంచుకోవాలి.

# జగ్గంపేట ఇర్రిపాకలో వెంకటేశ్వర కళ్యాణం

జగ్గంపేట , దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు.జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇర్రిపాకలో ఉన్న శివాలయ, వెంకటేశ్వరస్వామి ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం దత్తత తీసుకుంటుందన్నారు. దత్తతను ఆమోదించిన సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాలను అప్పగించే ముందు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించాలని సంకల్పించి 7 వ తేదీన టిటిడి ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం, 8 వ తేదీన అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు, స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 వ తేదీన శ్రీశైలం మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు, బోర్డు మెంబర్లు, దేవాదాయ శాఖ అధికారులు రానున్నారని తెలిపారు.

## 8వ తేదీ ఆదివారం బాణ సప్తమి సందర్భంగా సూర్య నారాయణస్వామికి ప్రత్యేక పూజలు..



విభారే న్యూస్ ఫిబ్రవరి 6 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్తశ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ధ్యేయస్సదా సవితృ మండల మధ్యవర్తీ నారాయణస్సరసిజానన సన్నివిష్టఃకేయూరవాన్ మకర కుండలవాన్ కిరీటీహారీ హిరణ్మయవపుః ధృత శంఖచక్రః..లోక కళ్యాణం, విశ్వశాంతి కాంక్షిస్తూ శ్రీ సూర్య నారాయణ స్వామి దివ్య సన్నిధిలో మాఘ మాసంలోరానున్న భానుసప్తమి అనగా ది. 8-02-2026, మహా పర్వదినం సందర్భంగా ఉదయం గం? 7-30 ని? ల నుండి మధ్యాహ్నం 12-00 గం? ల వరకు త్రిచ,మహాసౌర, అరుణ పూర్వకముగా సూర్య మండల ఆరాధన, సూర్య నమస్కారములు, శ్రీ మహా గణపతి, అరుణ హోమము శాస్త్రోక్తంగా నిర్వహించబడును. ఆయువు, ఆరోగ్యము, ఐశ్వర్యమును అనుగ్రహించే శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని అర్చించే ఈ విశేష కార్యక్రమాలలో అందరూ పాల్గొనగలరు. యంత్ర ఆరాధన: 1000అరుణ హోమం: 2500ఆరాధన,హోమం సంకల్పం :516సూర్య అర్ఘ్యప్రదానం :116అనంతరం భక్తులందరూ స్వామివారి ప్రసాదము స్వీకరించి శ్రీ సూర్య నారాయణ స్వామి కృపకు పాత్రులుకాగలరు.ఓం సూర్యాయ నమఃసంప్రదించవలసిన నెం-9866800220798 1012787ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు.. 08518-234388..

## నేడు షష్టి సందర్భంగా సూర్య దేవాలయంలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు..

విభారే న్యూస్ ఫిబ్రవరి 6 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురు దత్త శ్రీ గురు దత్తశ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో 07-02-26, శనివారం షష్టి, సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి



అత్యంత విశేషంగా పూజలు, అర్చనలు,సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు, కందుల హారతులు, జరుగును. కందుల హారతులు శ్రీ స్వామి వారికి అత్యంత విశేషమైనవి. కావున వివాహ సమస్యలు, భూ సమస్యలు, సంతాన సమస్యలు ఉన్నవారు ఈరోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ద్వారా తమ సమస్యలను దూరం చేసుకోని శ్రీ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు.కందుల హారతులు - 55/-పంచామృత అభిషేకం - 200/-మాసపూజ - 300/-నిత్య పూజ -3000/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ - 7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777 ఆఫీసు ల్యాండ్ ఫోన్ నెంబర్..08518-234388

## తిక్క స్వామి ఉరుసుకు శిల్పా కిషోర్ రెడ్డి---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06-నంద్యాల పట్టణం సాయిబాబా నగర్‌లోని తిక్క స్వామి దర్గా ఉరుసు మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.75 ఏళ్లుగా కుల మతాలకతీతంగా నిర్వహిస్తున్న ఈ ఉరుసులో నంద్యాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉరుసు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణమోహన్, 24వ వార్డు ఇన్‌చార్జి రహంతుల్లా, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూలు ఆజాద్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## నాబార్డు వాటర్‌షెడ్ పనులకు శ్రీకారం---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06:-గ్రామీణ ప్రాంతాల్లో సహజ వనరుల సంరక్షణతో పాటు జీవనోపాధుల బలోపేతమే లక్ష్యంగా నాబార్డు ఆర్థిక సహకారంతో చేపడుతున్న వాటర్‌షెడ్ ప్రాజెక్టులు కీలకమని నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు.ప్యాపిలి మండలం ఎస్. రంగాపురం గ్రామంలో నిర్వహించిన వాటర్‌షెడ్ ప్రాజెక్టు భూమి పూజ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు సూర్యప్రకాశ్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ప్రాజెక్టు పరిధిలోని రిడ్జ్ ప్రాంతంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ పనులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ పనుల ద్వారా మట్టి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు, భూసార అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే వాటర్‌షెడ్ పరిధిలో సామాజిక, జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయగా, స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు జీవనోపాధి సహాయ చెక్కులు అందజేశారు. ఉద్యానవన శాఖ సమన్వయంతో ఎలక్ట్రిక్ కూరగాయల విక్రయ యంత్రాలు, డ్రిప్ సాగు కిట్లు పంపిణీ చేశారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు సౌరశక్తితో పనిచేసే బయో రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీడీఎం నాబార్డు కార్తీక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రాయలసీమకు ద్రోహం జగన్ పాలన--

### మంత్రులు విమర్శలు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 6:-గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేశారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. తిరుమల లడ్డు వివాదం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ నేతలు నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు.శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాయలసీమ కరువు నివారణకు తెలుగు గంగ, ఎస్ఆర్ బిసి వంటి కీలక ప్రాజెక్టులు ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని



తెలిపారు. చంద్రబాబు నాయుడు హయాంలో జిల్లాలో చెరువులకు నీరు అందించామని, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకంతో రైతులకు మేలు చేశామని గుర్తు చేశారు.అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో జగన్ పాలనలో దోపిడీ జరిగిందని ఆరోపించారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం వైసీపీ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. తుంగభద్ర గేట్లు దెబ్బతిన్నప్పుడు తక్షణ చర్యలతో రబీ పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదేనన్నారు.వైసీపీ ఐదేళ్లలో తక్కువ ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం స్వల్ప కాలంలోనే వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే అసెంబ్లీకి వచ్చి సీమ అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రులు సవాల్ విసిరారు.తిరుమల లడ్డు వివాదం నుంచి తప్పించుకోవడానికే వైసీపీ నేతలు చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం చేపట్టారని ఎద్దేవా చేశారు. అభివృద్ధిపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు.

## క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్,ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్...



విభారే న్యూస్ ఫిబ్రవరి 6 కర్నూలు జిల్లా ప్రతినిధి ..ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగొట్లలో మీ భూమి- మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్,కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సంధర్భంగా పోలీసు అధికారులు తగిన భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టంగా పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూల్ రేంజ్ డిఐజి, కర్నూల్ ఎస్పీ తెలియజేశారు.కలుగొట్ల హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛనీ ను అందజేసి స్వాగతం పలికారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పనుల పరిశీలన--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06-నంద్యాల పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025?2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మల్దార్ పేటలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బి శేషన్న, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, లక్ష్మినారాయణ, ఏఈ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.వార్డులో శానిటేషన్ నిర్వహణ, త్రాగునీటి సరఫరా పరిస్థితులను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. సరఫరా అవుతున్న త్రాగునీటిని ఆర్‌సీ టెస్ట్ ద్వారా పరీక్షించి నాణ్యతను నిర్ధారించారు. అలాగే చేపట్టిన కొత్త రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచనలు చేశారు.వార్డు సచివాలయ సిబ్బందితో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహణపై సమీక్ష చేసి, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బొగ్గులైన్ ప్రాంతంలో హోటల్ వద్ద డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత వారికి సూచించారు.అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను అల్పాహార సమయంలో సందర్శించి, క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి, అన్న క్యాంటీన్ సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.స్వచ్ఛత, ప్రజారోగ్యం, మౌలిక వసతుల మెరుగుదలే లక్ష్యంగా క్షేత్రస్థాయి పరిశీలనలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.



## ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి--

### మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న--

విభారె న్యూస్నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06:-నంద్యాల మున్సిపాల్టీలో పెండింగులో ఉన్న ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించకపోతే లోక్ అదాలత్ కోర్టును ఆశ్రయించి పన్నులు వసూలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న హెచ్చరించారు. నంద్యాల



పట్టణంలో జరుగుతున్న ఆస్తి పన్ను వసూళ్ల రికార్డులను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ పన్నులపై ఇప్పటికే రెడ్ నోటీసులు, ఇతర నోటీసులు జారీ చేశామని తెలిపారు. నిర్ణీత గడువులో పన్నులు చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి మున్సిపల్ ఉద్యోగులను బృందాలుగా విభజించి ఇంటింటికీ వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు మున్సిపాల్టీకి సహకరించి ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించాలని కమిషనర్ కోరారు.

## తెలుగుగంగ కాలువకు కోత--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06-:నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం జి.సి.పాలెం గ్రామ సమీపంలో ఉన్న తెలుగుగంగ ప్రధాన కాలువకు భారీగా కోత ఏర్పడింది. కోత కారణంగా కాలువలో ప్రవహిస్తున్న నీరు నియంత్రణ లేకుండా పొలాల్లోకి వృధాగా ప్రవహిస్తోంది.ఈ ఘటనతో సమీప వ్యవసాయ



భూములు ముంపునకు గురయ్యే ప్రమాదం నెలకొంది. కాలువకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోతే సాగునీటి సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన తెలుగుగంగ కాలువ సంరక్షణ లోపంతో ఇలా దెబ్బతినడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి కోతకు గురైన ప్రాంతాన్ని మరమ్మతు చేసి నీటి వృధాను అరికట్టాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.

## అక్రమ పీపీబీలపై జాయింట్ కలెక్టర్ సీరియస్--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06-నంద్యాల జిల్లా వెలుగోడు మండలం రెగడగూడూరు గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన డిస్టర్బింగ్ పీపీబీలపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల



కార్తీక్ గురువారం తనిఖీలు నిర్వహించారు .గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పీపీబీల ఏర్పాట్లపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పీపీబీలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల శాంతి భద్రతలు, పర్యావరణ పరిరక్షణకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో, వెలుగోడు తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మహానంది దేవస్థానం ఉద్యోగి కుటుంబానికి సాయం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 06-మహానంది దేవస్థానంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన యరమల మదన్ కుమార్ కుటుంబానికి దేవస్థానం తరఫున ఆర్థిక సాయం అందించారు.దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్. శ్రీనివాసరెడ్డి గారు మానవతా దృక్పథంతో స్పందించి, మదన్ కుమార్ అంత్యక్రియల నిమిత్తం దేవస్థానం తరపున రూ.25,000 నగదు సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి అకాల మరణం దేవస్థానానికి తీరని లోటని తెలిపారు. మృతుడి కుటుంబానికి దేవస్థానం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, సహోద్యోగులు పాల్గొని మదన్ కుమార్‌కు నివాళులు అర్పించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190